నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 02, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# చర్ల లో రోడ్లను ఆక్రమించిన వ్యాపారులు

- విస్తరణకు నోచుకోని రహదారులు
-యూనియన్ బ్యాంక్, బస్టాండ్ ఎదురుగా వెళ్లే రహదారుల్లో నిత్యం ట్రాఫిక్ జామ్
-పట్టించుకోని పోలీసులు, పంచాయతీ అధికారులు



4 లో..

# కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ లు అనుమతించవద్దు
- ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు
- ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ





2 లో..

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజిపి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు.

# బంజారాల ఆరాధ్యుడు సేవాలాల్ మహారాజ్ కారణ జన్ముడు

- గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ అందించిన సేవలు శాశ్వతం
- సేవాలాల్ జీవితాన్ని నేటితరం ఆదర్శనంగా తీసుకోవాలి
-నియోజవర్గంలో బంజారాభవన్, కోమరంభీం భవన్ నిర్మాణానికి కృషి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
-ఉల్లాసంగా..ఉత్సహంగా సేవాలాల్ జయంతి వేడుకలు



2 లో..

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఆనాధలను, అభాగ్యులకు, నిస్సహాయ స్థితిలో వున్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితాలకు భరోసా కల్పించిన బంజారాల ఆరాధ్యుడు సంత్ స్వలాల్ మహారాజ్ ధన్యజీవి అని అయన అడుగుజాడల్లో నేటితరం బంజారాలు ప్రయాణించాల్సిన అవసర ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

-నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు
-ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేసారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.



2 లో..



# హడలెత్తిస్తున్న వరుస దొంగతనాలు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్.) - మండల పరిధిలో వరస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మండలంలో సుమారు 15 రోజుల వ్యవధిలోనే వరుసగా నాలుగు చోరీలు జరుగుతుండడంతో మండల ప్రజలు హడలెత్తిపోతున్నారు. ప్రజలకు రక్షణ కల్పించేలా దోపిడీ దొంగతనలను అరికట్టేందుకు పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దొంగతనాలు మాత్రం వరుసగా జరుగుతూనే ఉన్నాయి.



2 లో..

# కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ



ఇంటర్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా, సజావుగా పరీక్షలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని సీఎస్ సూచించారు. ప్రతి ఒక్క అర్హుడికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదే విధంగా మున్సిపాలిటీలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సిఎస్ తెలిపారు .ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు కోసం అవసరమైన మేర డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని, ప్రతి ప్రజా పాలన సేవా కేంద్రంలో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్ తదితర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని సిఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని రావద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంటర్, 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగవద్దని తెలిపారు. ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని,రూ 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలను అమలు చేస్తుందని, ఇందుకోసం లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ సంఖ్య, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ ప్రజా పాలన దరఖాస్తుల్లో సమర్పించిన వారందరికీ పథకాలు అమలు అవుతాయని, ఇప్పటి వరకు సదరు సమాచారం ప్రజాపాలన దరఖాస్తులలో సమర్పించని వారు ప్రజా పాలన సేవా కేంద్రాలలో తమ వివరాలు అప్డేట్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డి ఆర్ డి ఏ పి డి విద్యా చందన, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, ఇంటర్మీడియట్ అధికారిని సులోచన, జిల్లా విద్యాశాఖ అధికారివెంకటేశ్వర చారి, ఎస్పీ ఎన్పీడీసీఎల్ రమేష్, మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెం శేషాంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు



ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.నిషేధిత గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ



చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హొల్డ్ లో ఉంచడమైనదన్నారు.ఆ నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయడం జరిగితుందని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు , సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ వెంకటేష్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హడలెత్తిస్తున్న వరుస దొంగతనాలు..

దేవాలయాలు, తాళం వేసిన ఇల్లు, షాపులను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు గుర్తుతెలియని దుండగులు పాల్పడుతున్నారు. మండలం కేంద్రంలోని ప్రధాన సెంటర్ సమీపంలో కీర్తి మెడికల్ షాపులో గురువారం అర్ధరాత్రి దాటిన(తెల్లవారితే శుక్రవారం) సమయంలో చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఉన్న ఎటువంటి భయం లేకుండా షాపు తాళాలు పగలగొట్టి నగదు ఎత్తుకుపోయిన సంఘటన జరిగింది. షాప్ యజమాని అత్యం ఉమామహేశ్వర రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం రాత్రి ప్రతిరోజు ఆగే యధావిధిగా తాళం వేసినానని, శుక్రవారం ఉదయం పక్క షాపు యజమాని మెడికల్ షాపు తాళం పగలగొట్టినట్లు ఉన్నదని చరవాణి ద్వారా తెలపగా షాపు దగ్గరకు వెళ్లి చూడగా దొంగతనం జరిగిందని అనుమానంతో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై షహీనాకు సమాచారం ఇవ్వగా ఆమె వచ్చి పరిశీలించి వెంటనే క్లూస్ టీం (వేలిముద్ర నిపుణులు) తో కలిసి షాపును పరిశీలించారని షాపులో సుమారు రూ 1 లక్ష 30 వేలు చోరీకి గురి అయిందని గుర్తించామన్నారు. మండలంలో సుమారు 15 రోజులలో నాలుగో చోరీ జరిగినది. జానకిపురం సత్యమ్మ దేవాలయంలో చోరీ జరగగా దేవాలయంలో ఉన్న హుండీ నీ పగలగొట్టగా నగదు లేకపోయేసరికి సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఆస్తి నష్టం పరిచారు. పెంట్లం పంచాయితీ గంగాధరపురం, పెంట్లం గ్రామాల్లో ఎవరూ లేని సమయంలో బీరువాలు పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. వరుసగా మండలంలో దొంగతనాలు జరగడంతో పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని, వరుస దొంగతనాలకు పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బంజారాల ఆరాధ్యుడు సేవాలాల్ మహారాజ్ కారణ జన్ముడు



సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం, బోరింగ్ తండా గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అధికారిక ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. తొలుత జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదరికం, నిరక్షరాస్యత, నాగరికత కారణాలతో లంబాడా గిరిజనులు చేదు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చేశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగివున్న సేవాలాల్ నిస్సహాయులకు సేవ చేస్తూనే చెడుమార్గంలో పయనించేవారికి ధిశానిర్ధేశం చేస్తూ సమాజహితంకోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలును స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై పోరాడాలన్నారు. నియోజవర్గంలో బంజారాభావన్, కొమురంభీం భవన్ నిర్మాణాలు మంజూరు చేయించేందు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీలో గిరిజనులు అనాదిగా సాగుచేసుకుంటున్న పోడుసాగు చేసుకుంటున్న వారికి పెండింగ్ పట్టాల కోసం, అంబసత్రం దేవాదాయ భూములకు, పేదల సాగులో వున్నా రెవిన్యూ భూములకు పట్టాల మంజూరి కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ బుక్య శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి తహసీల్దార్లు పుల్లయ్య , కే అర్ కే వి ప్రసాద్, కృష్ణ, ఏ ఈ రామకృష్ణ , డిటి లు లక్ష్మణ్ అంజద్ పాషా, వినయ్ శీల, అర్ ఐ లక్ష్మీదేవి పల్లి రాంబాబు, కమిటీ సభ్యులు ఎంపీటీసీ గోవింద్ కొత్తగూడెం చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి , తహశీల్దార్లు పుల్లయ్య, కె ఆర్ కె వి ప్రసాద్, కృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి,పిఎసిఎస్ చైర్మన్ మండే హనుమంతరావు, ఎంపిటిసిలు గోవింద్,రుక్మిణి,వార్డు కౌన్సార్ జమలయ్యా, ,లక్ష్మీదేవి మండల ప్రజలు పాల్గొన్నారు.



# నూతన భవన సముదాయంలోకి కూరగాయల మార్కెట్ తరలింపు ఎప్పుడు

**– ఇరుకు మార్కెట్లో వినియోగదారుల ఇబ్బందులు....**

**– నిరుపయోగంగా రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మితమైన మార్కెట్**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా ఉంది ఇల్లందు పట్టణ నడిబొడ్డులో ఉన్న కూరగాయల మార్కెట్ పరిస్థితి. రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించిన మార్కెట్ సముదాయ నిర్మాణం పూర్తయి ఆరు నెలలు గడిచినప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో అలంకారప్రాయంగా ఉంది. అయితే గుత్తేదారుకు పూర్తిస్థాయిలో పైకం ప్రభుత్వం చెల్లించకపోవడంతో షట్టర్ తాళాలన్నీ అతని వద్దనే ఉంచుకొని కనబడకుండా పోయినట్లు సమాచారం. ఒకవేళ అతనికి రావలసిన పెండింగ్ బిల్స్ అన్ని ప్రభుత్వం సమకూర్చినట్లైతే ఈ పరిస్థితి ఉండేదే కాదని తెలుస్తుంది. అంచలంచలుగా సుమారు ఏడు సంవత్సరాల పాటు ఈ మార్కెట్ నిర్మాణం కొనసాగుతూ వచ్చింది. తీరా నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ పెండింగ్ బిల్స్ రాకపోవడంతో పట్టణ నడిబొడ్డున అలంకారప్రాయంగా దర్శనమిస్తుండటంతో ప్రజలు ముక్కుపై వేలు వేసుకుంటున్నారు. ఈ నూతన మార్కెట్ సముదాయం గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ లో కలిపి మొత్తం 95కు పైగా షట్టర్లు ఉన్నాయి.వీటిలో కూరగాయలు మాంసం, చాపలు, కిరాణా, ఫ్యాన్సీ, కూల్ డ్రింక్స్, చెప్పుల షాపులు నిర్వహించుకోవడానికి అనువుగా ఉంటాయి.అయితే గత 50,60 ఏళ్ల నాటినుండి ఈ సముదాయంలోనే అనేకమంది వ్యాపారాలు జరుపుకున్నారు.సుమారు వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ మార్కెట్ ను ఆనాటి బ్రిటిష్ పాలకులు సుమారు రెండు ఎకరాల స్థలంలో 100 కు పైగా గదులను నిర్మించారు. ఆనాడు ఉభయ ఖమ్మం జిల్లాలో పెద్ద మార్కెట్ గా పేరుగాంచింది. ఇలా కాలక్రమేన మార్కెట్ శిథిలావస్థకు చేరుకోవడం, కొందరు వ్యాపారులు మార్కెట్ గదులను నివాస గృహాలుగా ఉపయోగించుకోవడంతో వ్యాపారాలు బయటనే చేసుకోవలసి వచ్చింది. ఈ పరిస్థితుల్లో గత పాలకమండలి చైర్మన్ మడత రామా వెంకట్ గౌడ్ సారథ్యంలో ఎనిమిది కోట్ల నిధులను రప్పించి గుత్తేదారుకు పని అప్పగించారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మార్కెట్ గదుల నిర్మాణాలు పూర్తి కాలేదు కానీ రమా వెంకట్ గౌడ్ పదవి కాలం మాత్రం పూర్తయిపోయింది. అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దమ్మలపాటి వెంకటేశ్వరరావు మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి తీవ్ర ప్రయత్నాలు జరిపారు. ఈ నేపథ్యంలో ఆయన కూడా గుత్తేదారుకు రావలసిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నుండి రప్పించారు. అయినా కూడా ఇంకా కొన్ని పెండింగ్ బిల్స్ రావాల్సి ఉండడంతో గుత్తేదారు షట్టర్లకు తాళాలు వేసి తీసుకు వెళ్లినట్లు సమాచారం. ఇదిలా ఉండగా చుట్టు ప్రహరీ లేకపోవడంతో అసాంఘీక కార్యక్రమాలకు మార్కెట్ సముదాయం అడ్డాగా తయారయింది. రాత్రి వేళల్లో పేకాట, గంజాయి బాబులకు నిలయమైంది. అంతేకాకుండా ఇటీవల పై అంతస్తుకు వెళ్లి ఒక వ్యక్తి ఆత్మహత్యకు కూడా పాల్పడ్డారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుత్తేదారుకు పెండింగ్ బిల్స్ చెల్లించి సాధ్యమైనంత త్వరలో మార్కెట్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తాసిల్దారుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించిన ముజాహిద్



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)– బూర్గంపాడు తహశీల్దార్ గా ముజాహిద్ రెండవసారి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తిరుమలాచారి కొత్తగూడెం కలెక్టరేట్ లో సూపర్డెంట్ గా వెళ్లడంతో ఆయన స్థానంలో దమ్మపేట నుంచితహశీల్దార్ గా ఇక్కడకు వచ్చారు. ఆ సమయంలో అనతికాలంలోనే అక్రమ ఇసుక రవాణాపై కొరఢా ఝుళిపించారు. ఆ తర్వాత బదిలీ నేపథ్యంలో జిల్లాలో ఆళ్లపల్లికి బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో అశ్వారావుపేట తహశీల్దార్ కృష్ణప్రసాద్ ఇక్కడకు వచ్చారు. అయితే ఆయన బాధ్యతలు చేపట్టకుండానే మరోమారు ముజాహిద్ ఇక్కడకు తహశీల్దార్ గా బదిలీ అయ్యారు. శుక్రవారం ఆయన పదవీబాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా మండలంలో ఇసుక అక్రమ రవాణా విషయంలో ముజాహిద్ రెవెన్యూ అధికారులు, సిబ్బందిని టీమ్ గా ఏర్పాటు చేసి పగలు, రాత్రి తేడా లేకుండా గస్తీ చేయించడంతో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడింది. దీంతో అదే అధికారి ఇక్కడకు రావడంతో ఇసుక అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ అధికారి రావడం పట్ల మండలంలో పలువురు ఇసుక రవాణాకు బ్రేక్ పడినట్లవుతుందని చర్చించుకుంటున్నారు.

## లబ్ధిదారులకు వెంటనే స్థలం అప్పగించాలి

**-ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తాత్సరం చేస్తున్నారా ?**

**-పేదప్రజల పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం**

**-టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–లబ్ధిదారులకు వెంటనే స్థలం అప్పగించాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తాత్సరం చేస్తున్నారా ?...పేదప్రజల పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు పేర్కొన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల స్టంట్ లో భాగంగా మాజీ ఎమ్మెల్యే సుమారు 22 ఎకరాల్లో 800 మందికి 75 గజాల చొప్పున హడావుడిగా పట్టాలిచ్చి స్థలాలు చూపించలేదని దింతో లబ్ధిదారుల్లో ఆందోళనలో చెందుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎలాంటి అన్యాయం జరగదని తక్షణమే వాళ్లకు స్థలాలు కేటాయించేలా, అధికారులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, కొత్తగూడెం ఎమ్మార్వో లను డిమాండ్ చేశారు. గతంలో ప్రజా ప్రతినిధులు ఎన్నికల్లో గెలిచేందుకు హడావుడిగా లేఅవుట్ పూర్తి చేయకుండా పట్టాలిచ్చి స్థలాలు ఇవ్వకపోవడం విచారకరమని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని నిరుపేదలకు కూడు గూడు గుడ్డ కల్పించడమే కాంగ్రెస్ ప్రధాన కర్తవ్యమని ఆయన గుర్తు చేశారు. కేటాయించిన స్థలంలో ఇల్లు కట్టుకోకపోతే లబ్ధిదారులు నష్టపోతారని అప్పుడు ఆ తప్పును కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టి తమ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు ఏదైనా ఇబ్బంది ఉంటే తెలపాలని వాటిని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి ద్రుష్టికి తీసుకోని వెళ్తానన్నారు. లబ్ధిదారులైన 8వందల మందికి పొజిషన్ పట్టాలు ఇచ్చిన వారికి తక్షణమే స్థలం చూపించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన పనులు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతుంది తప్ప ప్లాట్ ల నంబర్ లు వేయలేదని గతంలో పాతిన హద్దురాళ్లకు వైట్ పెయింట్ మాత్రమే వేశారన్నారు. లబ్ధిదారులకు స్థలమే కాక గృహలక్ష్మి కూడా ప్రభుత్వం వైపు నుంచి అందేలా చూస్తామని, ఆ ప్రాంతంలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కూడా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–మండలంలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పల్స్పోలియో మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్క పిల్లలకు ఈ పల్స్ పోలియో చుక్కలు వేపించుకోవాలని కోరారు. మన మండలంలో మొత్తం 54 కేంద్రాల ద్వారా 5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలు 6090 మంది ఉన్నారని వీరికి మార్చి 3వ తేదీన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని మొదటి రోజు బూత్ లెవెల్ లో నిర్వహిస్తారని, తరువాత రెండు రోజులు ఇంటింటి సర్వే చేస్తూ పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేస్తారని, కావున మండల ప్రజలు అందరూ ఈ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేసి పోలియో రహిత దేశంగా గా మార్చుడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీనివాస రావు, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, డాక్టర్స్ రాందాస్, మధులిక, సిడిపిఓ రోజా రాణి, సెర్ఫ్ డిపార్ట్ మెంట్ సత్తిబాబు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ లక్ష్మి,కరెంట్ ఎఇ తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ డే మీల్స్ స్కూల్స్ మౌలిక వసతుల పై తనిఖీ నిర్వహించిన సెస్ అధికారి సంపత్ రావు.

ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 20 స్కూల్స్ కు సంబంధించిన ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మిడ్ డే మీల్స్, స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ విద్యాబోధనలో జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించేందుకు శుక్రవారం ఇల్లందు మండలంలో సెస్ అధికారి బి.సంపత్ రావు పర్యటించారు. ముందుగా విద్యాశాఖ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్యక్రమాల అమలు సమగ్రశిక్ష కార్యక్రమాలపై సోషల్ సర్వే ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్లానింగ్ విభాగం లో పనిచేస్తున్న సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ రీసెర్చ్ (సెస్) అధికారి ప్రొఫెసర్ బి. సంపత్ రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా 600 పైగా పాఠశాలలో తమ టీమ్ ద్వారా సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే ఇల్లందు మండలంలోని స్టేషన్ బస్తీ,రాఘవాపురం మసివాగు, ప్రైమరీ స్కూల్స్,కొమరారం హైస్కూల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మండలంలో మిడ్ డే మీల్స్ నిర్వహణ తీరుతెన్నులకార్యక్రమ అమలు విధానం పై యం ఇ ఓ పి. శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యాకార్యక్రమాల గురించి మండల నోడల్ అధికారి టివిఆర్ యన్ స్వామి వివరించారు. మిడ్ డే మీల్స్ సమగ్ర శిక్షణ విషయంలో రికార్డ్స్ పరిశీలించి మిడ్ డే మీల్స్ ను ఇంకా ఏ విధంగా క్వాలిటీ గా అందించాలో సంపత్ రావు తెలిపారు. పాఠశాలలో ఇన్ఫ్రా స్ట్రక్చర్ మౌలిక వసతులు ఏ విధంగా సమకూర్చుకోవాలో వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలిపారు. విద్యా బోధనలో నూతన పద్ధతులను ఎలా ఉపయోగించాలో చర్చించారు.లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాస్ ను,మండల నోడల్ అధికారి స్వామిని ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ బస్తీ నుండి ఈశ్వర్ ద్వారా సమాజ బాగస్వామ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.



# అభివృద్ధిని ఉరకలు వేయిద్దాం

- ఐదేళ్ళలో పక్కా రహదారుల నిర్మాణాలే లక్ష్యం
- రూ.2.55కోట్ల నిధులతో లక్ష్మీదేవిపల్లి మండలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు
- నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సాకారం అందిస్తోంది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కోరుకొండ రామవరం-మదర్ తండా బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధిని ఉరకలు వేయిద్దామని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిస్కారం చూపేవిధంగా చర్యలు తీసుకుంటున్నానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని కోరుకొండ రామవరం నుంచి మదర్ తండా వరకు రూ.79 లక్షల గిరిజ్ఞాభివృద్ధి శాఖ ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలల్లోనే అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలపై దృష్టి సారించామని, వివిధ నిధులతో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో ఏంజిఎన్ఆర్ఈజిఎస్, గిరిజనాభివరిద్ధి శాఖల రూ.2.55కోట్ల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఐదేళ్ళలో నియోజకవర్గంలో అంతర్గత రోడ్డులు, ప్రధాన రహదారులు, లింకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించి రహదారులు సమస్యలేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు రూ. కోటి నిధులతో నీటి పథకాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో ఈ పథకాలను అనుమతి లభిస్తుందని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని, తమ ప్రతిపాదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖల మంత్రులు వేగవంతంగా స్పదిస్తూ ఆమోదం తెలుపుతున్నారని అన్నారు. కోరుకొండ బిటి రోడ్డు నిర్మాణంలో అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నాణ్యతతో పనులు పూర్తిచేసి త్వరితగతి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ రామకృష్ణ ప్రసాద్, సిడిపిఓ కనకదుర్గ, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈలు శివలాల్, శ్రీకాంత్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాధిక, ఎంపీటీసీ స్వాతి, మాజీ సర్పంచ్ శారద, రైతు సహకార సమితి సంఘం వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, సిపిఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు సలిగంటి శ్రీనివాస్, ఏనుగులు అర్జున్ రావు, గుంటి జగన్మోహన్ రావు, కరీష రత్నకుమారి, మాజీ ఎంపీటీసీ కళ్యాణ్ సత్యనారాయణ, ఉపేందర్, బోళ్ల లక్ష్మ రెడ్డి, బై కాని కృష్ణ, సత్యనారాయణ, పూర్ణయ్య, నారసాని శ్రీనివాసరావు, నరసింహారావు, రామ్ సింగ్, గుత్తుల శీను, కసన, శాంతి, నాగమణి, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## నెట్ సెంటర్ ప్రారంభించిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్) – రుద్రంపూర్ లో నిహారిక ప్రవీణ్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రేస్ నెట్ కేఫ్ సెంటర్ ను ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా రజాక్ మాట్లాడుతూ ఈ నెట్ సెంటర్ పరిసర ప్రాంత ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ఈ వ్యాపారం ద్వారా వీరికి మంచి పేరు ప్రఖ్యాతలు రావాలంటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, దంపతులు బుచ్చయ్య, అజీజ్ ఖాన్, నాగేశ్వరరావు, సకినాల సమ్మయ్య, కిరణ్, లెనిన్ బాబు, గుబ్బల భాస్కర్, టీఎస్ నరసింహ, మంతెన శాంతి కుమార్, రమేష్, డాక్టర్ రాము, గోల్కొండ నవీన్, ఆరె నాగభూషణం, రాజేశ్వరరావు, యాకయ్య, దుర్గ, సుధాకర్, మోహన్ రావు, ప్రసాద్, దుర్గారావు, సిడి రమేష్, పాన్ షాప్ మహేష్, కవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి తలెత్త కుండా చర్యలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మంచినీరు సరఫరా, మున్సిపాలిటీలు పంచాయతీల పరిధిలోని గ్రామ ప్రజలకు నీటి కొరకు రాకుండా ముందస్తు ప్రణాళికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వేసవిలో జిల్లాలో ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మోటార్ రిపేర్సు, హ్యాండ్ పంప్ రిపేర్ చేయించి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. గ్రామపంచాయతీలలో నీటి పరిశుభ్రత, నీటి సరఫరాపై సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు రోజువారి సమీక్ష జరుపుకోవాలని అన్నారు. రాబోయే ఎండలో కాలం తీవ్రంగా ఎండలు ఉండే అవకాశం ఉన్నందున భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టనున్నందున అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాలలో తీవ్ర నీటి ఎద్దడి వున్న గ్రామాలను గుర్తించి వాటి నివారణకు యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేయాలన్నారు. నీటి ఎద్దడి గల ప్రాంతాలలో అవసరమైతే వ్యవసాయ బోర్లను అద్దె ప్రాతిపదికన వినియోగించుకోవాలన్నారు.మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో గల మంచినీటి ట్యాంకులను ప్రతినెలా విధిగా శుభ్రం చేయాలన్నారు. పారిశుధ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశుభ్రంగా ఉంచాలని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రతి శుక్రవారం డ్రై డేగా పరిశుద్ధతపై దృష్టి సారించి మున్సిపాలిటీలు మరియు గ్రామాలు శుభపరచుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం జిల్లాలోని ప్రతి గ్రామానికి మంచినీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి విద్యాచందన, జెడ్పిసిఓ ప్రసూన రాణి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల లో రోడ్లను ఆక్రమించిన వ్యాపారులు

- విస్తరణకు నోచుకోని రహదారులు
- యూనియన్ బ్యాంక్, బస్టాండ్ ఎదురుగా వెళ్లే రహదారుల్లో నిత్యం ట్రాఫిక్ జామ్
- పట్టించుకోని పోలీసులు, పంచాయతీ అధికారులు



చర్ల, సూర్య(మేజర్న్యూస్)– మండల కేంద్రంలో పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారులు విస్తరణకు నోచుకోకపోవడం, రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో ట్రాఫిక్ స్తంభిస్తుండడంతో వాహనదారులతోపాటు ప్రజలు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.చర్లలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైంది. నియోజకవర్గ కేంద్రం కావడం, వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వాహనాలతో రద్దీ విపరీతంగా పెరిగింది. తాసిల్దార్ కార్యాలయం నుంచి యూనియన్ బ్యాంకు బస్టాండ్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్ ప్రధాన మార్గాల్లో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ రహదారుల్లో సమస్య చాలా అధికంగా వుంది. దశాబ్దాల నుంచి రోడ్లు విస్తరణకు నోచుకోకపోవడం ఒక సమస్య అయితే ఇరువైపులా ఉన్న దుకాణదారులు ఇష్టారాజ్యంగా రోడ్డుపైకి చొచ్చుకుని వచ్చి వ్యాపారాలు సాగిస్తుండడం మరో సమస్య. దీంతో కొనుగోలుదారులు తమ వాహనాలను దుకాణాల ముందు రోడ్డుపై పార్కింగ్ చేయాల్సి వస్తున్నది. అంతేకాక సరకుల అన్లోడింగ్ చేసే వాహనాలను సైతం రోడ్డుపైనే వుంచుతున్నారు. ఫలితంగా ఆయా మార్గాల్లో వాహనాల రాకపోలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నది. వ్యాన్లు, కార్లు వంటి వాహనాలు ఎదురైతే తప్పుకోవడానికి వీలు కావడంలేదు.బస్టాండ్ రోడ్డు నుంచి రఘు థియేటర్ వరకు, అక్కడ నుంచి తాసిల్దార్ కార్యాలయం,యూనియన్ బ్యాంకు వరకు ట్రాఫిక్ సమస్య నిత్యకృత్యంగా మారింది.ప్రధాన రోడ్డులో పాఠశాలలు ఎక్కువగా ఉండడంతో విద్యార్థులను ఉదయం స్కూళ్లకు తీసుకురావడానికి, సాయంత్రం తిరిగి ఇళ్లకు తీసుకెళ్లడానికి బస్సులు వస్తుంటాయి. ఈ సమయాల్లో బస్సులను రోడ్డుపైనే వుంచడంతో ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కులుగతున్నది. ఇదే పరిస్థితి. ఈ మూడు రహదారుల్లో తరచూ ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతున్నప్పటికీ పోలీసులు స్పందించడంలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. పోలీసు అధికారులతోపాటు, పంచాయతీ అధికారులు కూడా స్పందించి ప్రధాన రహదారుల్లో ఆక్రమణలను తొలగించాలని, రోడ్డుపై వాహనాల పార్కింగ్ను నిరోధించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు పే జల్ సర్వేక్షన్ అవార్డ్




**ఖమ్మం సూర్య బ్యూరో :** కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు పే జల్ సర్వేక్షన్ అవార్డ్ ప్రకటించడం పట్ల మేయర్ పూనుకొల్లు నీరజ,కెఎంసి కమిషనర్ ఆదర్శ్ సురభి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అమృత పట్టణాల పరిశీలనలో నాలుగు నగరాలకు అవార్డ్ దక్కగా,అందులో ఖమ్మం కార్పొరేషన్ కు ఫ్లేస్ దక్కింది. నగర ప్రజలకు త్రాగునీరు,వ్యర్థ జలాల పునర్ వియోగం(ఎఫ్ ఎస్ టిపి)పై నిర్వహించిన సర్వేలో ఖమ్మం నగరపాలక సంస్థకు అవార్డ్ లభించింది.గతంలో 30 వేల త్రాగునీరు పంపు కనెషన్స్ ఉండగా,మిషన్ భగీరథ స్కిం కింద 45 వేల కనెక్షన్స్ ఇచ్చారు.వాటిలో 30 వేల పంపులకు మీటర్లు ఏర్పాటు చేశారు.ఈనెల 5న రాష్ట్ర స్థాయిలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్‌తో పాటుగా కరీంనగర్, వరంగల్,హైద్రాబాద్ లకు... న్యూ ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డ్ ను తీసుకోనున్నారు. నీటి శుద్ధి,సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, మురుగునీటి శుద్ధి వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని అవార్డ్ ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# తాళ్లూరు గ్రామంలో సీ సీ రోడ్లను ప్రారంభించిన తోటకూర



**కల్లూరు సూర్య న్యూస్ మార్చి (1) :** మండల పరిధిలోని తాళ్లూరు గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులు, తుమ్మల, పొంగులేటి ఆదేశాలమేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ విజయ్ కుమార్ సారథ్యంలో మాజీ గ్రామ సర్పంచ్ ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు కృషితో ఎస్ డి ఎఫ్ నిదుల ద్వారా సుమారుగా రూ, 15 లక్షల వ్యయంతో సీ సీ రోడ్లను ఆయన ప్రారంభోత్సవం చేశారు.అనంతరం గిరి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో కానీ పనులు కాంగ్రెస్ పార్టీ లో చేస్తున్నామని అన్నారు. మా పార్టీకి రాజకీయాలతో సంబంధం లేకుండా, అందరితో కలుపుకొని, అందరి సమస్యలు పైనే పోరాటం చేస్తున్నామని గిరి అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, తోటకూర శేషగిరిరావు, ప్రధాన అనుచరులు, రాజులపాటి రామకృష్ణ, నాయుడు గోపి, సీ పీ యం పార్టీ నాయకులు ముదిగొండ్ల అంజయ్య, నాయుడు చంద్రావు, వీరు ఇద్దరు హాజరైనారు . మిగిలిన వారి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, తోటకూర శేషగిరిరావు ప్రధాన అనుచరులు,వంగల కృష్ణయ్య, వంగల ముత్యాలు, నాయుడు ఎర్ర కృష్ణయ్య, రాజులపాటి వెంకటేశ్వర్లు, అచ్యుతరావు , రాజులపాటి బసవయ్య, రాజులపాటి లాలయ్య, వంగల నారాయణ, వంగల మాధవరావు ,వంగల రాంబాబు , వంగల హనుమంతరావు ,నాయుడు వెంకటకృష్ణ , వంగల రాంబాబు, రామిశెట్టి కృష్ణయ్య, వెంకటకృష్ణ ,నాయుడు పెద్ద చంద్రావు అనుభోతు జానకి రాములు, రుద్రాక్ష వెంకటేశ్వర్లు, నాగ, కొనకాల రాంబాబు, రేసు నగేష్ , వంగల మాధవరావు ,నాయుడు ప్రసాదు, నాయుడు మురళీ, నాయుడు నారాయణ, నాయుడు నాగరాజు, నాయుడు చిన్న కృష్ణయ్య, నాయుడు శ్రీను, మరీదు వెంకటేశ్వరరావు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన క్రిస్టియన్ కౌన్సిల్




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అద్యక్షులు అలవాల కరుణాకర్ నేతృత్వంలో కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా శుక్రవారం కలుసుకున్నారు. ఈ సమావేశములో ఎన్.సి.సి. నేషనల్ క్యాలండర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవిష్కరించారు.ఈ సందర్భంగా అలవాల కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు పింగిలి సామెల్, రాష్ట్ర కన్వినర్ ఎన్. బాలస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఏసుదాసు, రాష్ట్ర కార్యదర్శి గుర్రాల సత్యానందం హెచ్. యేసుపాదం రాష్ట్ర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 4న జరిగే నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

***- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ***



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఈ నెల 4న ఖమ్మంలోని ఎం.బి ఫంక్షన్ హాల్లో జరిగే సి.పి.ఐ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు.శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషా, జిల్లా జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, కార్యదర్శి పోటు ప్రసాద్ , రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని. ఈ సమావేశంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన విధానాలపై చర్చించి బిజెపిని ఓడించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేయనున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు లాల్ మహమ్మద్, మారయ్య, రంజాన్ బి ,జమాల, బాజీ, శ్రీలత, నాగూర్ ,బి సుప్రియ, కృష్ణకుమారి, కుమారి , పుల్లారావు, పరగడుపు కృష్ణ, వరలక్ష్మి ,షేక్ హమిత్ ,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభ వేడుకలో తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం సూర్య బ్యూరో :** నగరంలోని కస్బా బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభోత్సవ వేడుకను శుక్రవారం నిర్వహించగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం డిప్యూటీ మేయర్ షేక్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్ కమర్తపు మురళి తో కలిసి మాట్లాడారు. ఆధునిక హంగులతో ఏర్పాటైన ఈ క్లాత్ మార్ట్ అనతి కాలంలోనే విశేష జనాదరణ పొందాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లు ఉండాలని, ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని మార్ట్ నిర్వాహకులకు దయాకర్ రెడ్డి సూచించారు.

# నేడు ఉభయ జిల్లాల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన



**ఖమ్మం సూర్య బ్యూరో:** కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నారు. పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో పలు శుభకార్యాలకు హాజరవుతారు. కొత్తగూడెంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగే చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతారు. కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ హోటల్లో.. మహిళల అత్యాధునిక వైద్య చికిత్స ఇంటర్నేషనల్ వర్క్ షాప్ లో పాల్గొంటారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పొంగులేటి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# సురంపల్లి రామారావుని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



**వైరాసూర్యమేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు పై కత్తితో దాడి జరిగింది ఆ దాడిలో సురంపల్లి రామారావు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం లో ఓ ప్రవేట్ హాస్పిటల్ కి తరికిచి చికిత్స అందిస్తున్నారు వారిని పరామర్శించి డాక్టర్ ని ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ వారితో పాటు వైరా నియోజకవర్గం పీసీసీ సభ్యులు కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు, కొణిజర్ల ఎంపీపీ గొను మధు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, చెరుకూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి రెండు కొలువులు సాధించిన యువకుడు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): ఈరోజుల్లో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే ఎంతో గొప్ప విషయం. అలాంటిది ఓ యువకుడు ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించి ఔరా! అనిపించాడు. పేదరికం సైతం తన సంకల్ప బలం ముందర ఓడించి విజయాన్ని తన వాకిట్లోకి తెచ్చుకున్నాడు. కృషి ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని నిరూపించాడు. ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని పట్టుదలతో చదివి తన ప్రతిభను చాటి రెండు కొలువులు సాధించాడు. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు కోటేశ్వరరావు, అనసూర్య వీరిది పేద కుటుంబం, రోజువారీ కూలీ వెళ్లి జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు తమ్మారపు సాయిరాం ను తల్లిదండ్రులు కష్టపడి ఎంఎస్సీ బీఈడీ వరకు చదివించారు. చిన్నకుమారుడు బీటెక్ చదువుతున్నాడు. పెద్ద కుమారుడు తమ్మారపు సాయిరాం ఉద్యోగాల వేటలో భాగంగా 2023 లో గురుకుల పోస్టులకు పరీక్షలు రాశాడు. కాగా గురువారంతో రెండు విడతలుగా విడుదలైన బోర్డు ఫలితాల్లో పిజిటి (పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్), జె ఎల్ (జూనియర్ లెక్చరర్) గా ఉద్యోగాలను సాధించాడు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించినట్లు సాయిరాం తెలిపాడు. ఈ రెండు ఉద్యోగాల్లో తాను జెఎల్ లో చేరనున్నట్లు పేర్కొన్నాడు.

## రైతుల పోరాటం విజయవంతం కావాలి

**సిఐటియు రాష్ట్ర సభ్యులు చలమాల విఠల్**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : అసంఘటిత కార్మికులను ఆదుకోవాలని కార్మిక చట్టాన్ని కుదించే ఆలోచనను కేంద్రం విరమించుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు సూచించారు. పెనుబల్లి లంకపల్లి ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు గుడిమెట్ల బాబు అధ్యక్షతన శుక్రవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్ ల కుదింపు ఆలోచన విరమించుకోవాలని, భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కారం చేయాలని అన్నారు. భారతదేశ చరిత్రలో రైతులు సాగిస్తున్న పోరాటం 17 రోజులు చేరుకుందని, రైతులు పండించిన అన్ని పంటలకు సి ప్లస్ 50% పంటల సేకరణ తీసుకురావాలని రైతులకు రుణ విముక్తి కల్పించి రైతులకు రుణమాఫీ బీమా సౌకర్యాన్ని కల్పించాలని, రైతులు సాగిస్తున్న పోరాటం విజయం సాధించాలని ఆయన అన్నారు. రైతులు కార్మికులు దేశానికి వెన్నుముక అని చెప్పే నేటి పాలకులు వాటిని విస్మరించటం దయనీయమైన చర్య అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్కె రాజీ, టి. హరి, నాగేశ్వరరావు, గుంట్రు. వెంకటేశ్వరరావు టి. శేషగిరి, మరకాల ఆనందరావు, తడకమళ్ళ చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, పోతిని కొర్రయా, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బండి,సండ్ర



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు కుమారుడు వివాహం జరగగా శుక్రవారం వారి నివాసానికి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, సండ్ర వెంకట వీరయ్యలు చేరుకుని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వీరి వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,అంకమ రాజు తదితరులున్నారు.

# రూ.500లకే గ్యాస్ సిలెండర్ అందించండి

**మహిళా సంఘం డిమాండ్**




ఖమ్మం సూర్య ప్రతినిధి: మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500లకే గ్యాస్ సిలెండర్ అందించే పథకాన్ని -తెలంగాణ మహిళా సమాఖ్య స్వాగతిస్తుందని అదే సమయంలో తిరిగి బ్యాంకు ఖాతాలో చెల్లింపులు అనే పద్ధతిని వ్యతిరేకిస్తుందని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, కార్యనిర్వాహక అధ్యక్షురాలు తాటి నిర్మల -తెలిపారు. గత ప్రభుత్వాలు సైతం ఇదే పద్ధతిని చెప్పి గ్యాస్ సిలెండర్ పై సబ్సిడీ అంటూ మహిళా లోకాన్ని మోసం చేశాయని వారు తెలిపారు. గ్యాస్ కంపెనీలతో మాట్లాడి నేరుగా రూ.500లకే గ్యాస్ సిలెండర్ అందించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గత అనుభవాల దృష్ట్యా ఖాతాలలో చెల్లింపులను ఎత్తివేయాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ.2,500 ప్రతి నెల అందించే ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రకటించాలని కళావతి, నిర్మల కోరారు.

# విద్యార్థినిల కడుపు మాడిస్తే సహించేది లేదు

**కస్తూర్బా టీచర్ లను హెచ్చరించిన శాసనసభ్యులు కోరం**





కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ : బలమైన పౌష్టికాహారం విద్యార్థినులకు అందించకుండా వారి కడుపు మాడ్చే చర్యలకు పాల్పడితే సహించేది లేదని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పాత లింగాలలో కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీలు తమకు టిఫిన్ సరిపోవటం లేదని న భోజనం సరిగా పెట్టడం లేదని అర్ధ ఆకలి తో ఇబ్బంది పడుతున్నామని శాసనసభ్యుడితో చెప్పడంతో చలించి పోయిన ఆయన విద్యార్థినీ ల పట్ల జాగ్రత్తగా వ్యవహరిస్తూ సరైన పౌష్టికాహారం తో కూడిన మెనూ అందించాలని టీచర్లను ఆదేశించారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సరైన పౌష్టికాహారం లేకుండా విద్యార్థులు కడుపు మాడ్చకొని ఎలా పరీక్షలు రాస్తారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టి పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,ఎంపీటీసీ సభ్యులు రామిరెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు బావ్ సింగ్, రాజేష్ నాయక్ ,ప్రేమ్ కుమార్ నాయక్, దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు

# నవ వధువు ఆత్మహత్యాయత్నం

**పరిస్థితి విషమం**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : నవ వధువు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన పెనుబల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండల కేంద్రంలోని బండారు శిరీష తన పుట్టింట్లోనే ఉరివేసుకొని బలవన్మరణానికి యత్నించింది. ఆంధ్ర రాష్ట్రం ఎన్టిఆర్ జిల్లా మాగోల్లు గ్రామానికి చెందిన వ్యక్తితో గత జనవరి లో తల్లిదండ్రులు ఘనంగా వివాహం జరిపించారు. పెనుబల్లి గ్రామంలోని పుట్టింటికి వచ్చిన ఆమె శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ఘటనపై వియం బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్ విచారణ చేపట్టారు.

## అంగన్వాడి ఆయా కుటుంబానికి 10000 రూపాయల చెక్కు అందజేత

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పొన్నెకల్ గ్రామంలో అంగన్వాడీ ఆయా కొత్తపల్లి కమలమ్మమృతి చెందగా అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం కామేపల్లి ప్రాజెక్టు కార్యాలయం సిడిపిఓ ఎన్ దయామణి పదివేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## టీపీసీసీ ఆదివాసి రాష్ట్ర కమిటీ జాయింట్ కోఆర్డినేటర్ గాబట్టు రాంజీ

**బాధ్యతలతో పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి**

**ఇల్లందు ఎమ్మెల్యే శాసనసభ్యులు కోరం**



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు పొందినవారు బాధ్యతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పిలుపునిచ్చారు. మండలంలోని పాత లింగాల గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ ఆదివాసి రాష్ట్ర కమిటీ జాయింట్ కోఆర్డినేటర్ గా గరిడేపల్లి గ్రామానికి చెందినే సీనియర్ కాంగ్రెస్ నేత బట్టు రాంజీ ని నియమిస్తూ ఆ కమిటీ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వు కాఫీని శాసన సభ్యులు కోరం శుక్రవారం రాంజీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, చల్లా మల్లయ్య, రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ రాంజీ నాయక్, దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి మార్కెట్‌లో రైతుల ఆందోళన



-నిలిచిన కొనుగోళ్లు

**ఖమ్మం (సూర్య బ్యూరో):** వ్యాపారులు మిర్చి ధరలు తగ్గించారని ఖమ్మం మార్కెట్‌లో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జెండా పాట కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.మార్కెట్ ప్రధాన గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. అయినా రైతులు శాంతించకుండా గిట్టుబాటు ధర కల్పించాలని,అప్పటి వరకు కొనుగోళ్లు నిలిపివేయాలని, గేట్లు మూసివేయాలని డిమాండ్ చేశారు.మార్కెట్‌లో ప్రస్తుతం మిర్చి కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జెండా పాట ధర క్వింటాల్‌కు రూ.20,800గా ప్రకటించి.. కేవలం రూ.14 వేల నుంచి రూ.16 వేల మధ్యనే వ్యాపారులు కొనుగోలు చేయడంతో రైతులు కోపోద్రిక్తులయ్యారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉద్రిక్తత నెలకొంది. వ్యాపారులతో అదనపు కలెక్టర్, మార్కెట్ శాఖ అధికారులు చర్చలు జరపనున్నట్లు తెలిసింది

## మూడు కొలువులు సాధించిన జానకీపురం విద్యార్థిని



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండలంలోని జానకీపురం గ్రామానికి చెందిన చిలకా పుష్పలత మూడు కొలువులు సాధించింది. కడుపేద కుటుంబ నేపథ్యం ఐనప్పటికి చదువు పట్ల కృషి పట్టుదలతో కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమై అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఉద్యోగ పరీక్షా ఫలితాల్లో వరుసగా పీజీటీ, జెఎల్ డీఎల్ ఉద్యోగాలకు ఎంపికైంది. ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల పుష్పలతను ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు అభినందించారు. నేటి యువతకు ఆమె ఆదర్శప్రాయమని ప్రశంసించారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్



**కల్లూరు సూర్య న్యూస్ మార్చి (1) :** మండల పరిధి తెలగవరం కోళ్ల ఫారం వద్ద సమాచారం మేరకు , 5 గురు పేకాట రాయుళ్లను అదుపులో తీసుకున్నట్లు కల్లూరు ఎస్సై షేక్ షాకీర్ తెలిపారు. వీరి వద్ద రూ,14,500 రూపాయలు పైకాన్ని , వారి వద్ద ఉన్న నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసును నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎస్సై వెంట సిబ్బంది కానిస్టేబుల్స్ యర్రం రాములు, వెంకటేశ్వరచారి ,బి మంగపతి ,నాగరవి ,హెూంగార్డు రాజేష్ ,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహ జ్యోతి పథకం ప్రారంభం



మార్చి నెల నుండి 200 యూనిట్ల వరకు జీరో బిల్లు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో భాగంగా ఇటీవల సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కలు లాంఛనంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి మాసంలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వారికి ఈ మార్చి మాసంలో జీరో బిల్లు చెల్లింపు రానుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో ఇద్దరు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా జీరో బిల్ తీసి గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు తెలంగాణ ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, విద్యుత్ ఎస్ఇ సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇక నుంచి 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లు చెల్లించాల్సిన పనిలేదు, సంతోషమేనా అని లబ్ధిదారుడు మాలి కృష్ణయ్య భార్య సావిత్రితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అనగా, చాలా సంతోషమని మాలి సావిత్రి బదులిచ్చారు. 200 యూనిట్ల వరకు విద్యుత్తు వినియోగించే వారు ఈ నెల నుంచి కరెంటు బిల్లు చెల్లించాల్సిన పనిలేదని, కరెంటు శాఖ వారు మీ ఇళ్లకు వచ్చి జీరో బిల్లు అందజేస్తారని ఉపముఖ్యమంత్రి అన్నారు. రూపాయి కూడా చెల్లించాల్సిన పనిలేదు వాళ్లు అడగరు, పథకం ఎలా ఉంది సంతోషమేనా అని డిప్యూటీ సీఎం వేల్పుల ఉషను ప్రశ్నించగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. కృష్ణయ్య ఇంటికి సమీపంలోనే ఉన్న వేల్పుల సునీల్ ఇంటికి డిప్యూటీ సీఎం అధికారులతో కలిసి వెళ్లారు. సునీల్ భార్య ఉషకు జీరో బిల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, డిఇ రామారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్లో జరిగిన ధర్నా పట్ల అధికారులపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం,(సూర్య బ్యూరో):** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీలో జరిగిన రైతుల ధర్నా గురించి తెలుసుకొని సచివాలయంలో మార్కెటింగ్ డైరెక్టర్ తో సమీక్ష నిర్వహించి అధికారుల తీరుపట్ల అసహనాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మంత్రి, ఖమ్మం మిర్చి మార్కెట్ లో జరిగిన ధర్నా గురించి ఆరా తీసారు. దీనికి మార్కెటింగ్ డైరెక్టర్, సుమారు 50 వేల బస్తాలు శుక్రవారం ఖమ్మం మార్కెట్ కి రావడం జరిగిందని తెలిపారు. వాటిలో 4 నుంచి 5 శాతం రైతులు తెచ్చిన పంటకి, తేమ, నాణ్యతా ప్రమాణాలు తక్కువ ఉన్న మిర్చికి ధర తక్కువ రావడంతో కొంతమంది రైతులు ఆందోళన చెంది ధర్నా చేయడం జరిగిందని మంత్రికి విన్నవించారు. మార్కెటింగ్ అధికారులు, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది సమక్షంలో రైతులతో ధర విషయం గురించి చర్చించి, మార్కెట్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగించడం జరిగిందని తెలియజేసారు. దీనికి మంత్రివర్యులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు మార్కెట్లలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, అలాగే రైతులకు తగు అవగాహన కల్పించాలని, రైతులకు కావలసిన వసతులు కల్పించాలని, రైతులు తెచ్చే పంటలకు సరైన గిట్టు బాటు ధర వచ్చేటట్లు చూడాలని ఆదేశించారు. శుక్రవారం జరిగిన ధర్నాతో, ఇటువంటి సంఘటనల వల్ల మార్కెట్లలో గందరగోళ వాతావరణం వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసుకుంటూ ఎక్కువ మోతాదులో వచ్చే రైతుల పంటలను అంచనా వేసుకొని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, దీనికి సంబంధించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ డైరెక్టర్ జి.లక్ష్మీబాయిని మంత్రి ఆదేశించారు.

# గురుకుల పరీక్షా ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన అన్న, చెల్లెలు





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** ఇటీవల ప్రకటించిన గురుకుల పరీక్షా ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన అన్న చెల్లెలు కొలువులు సాధించారు.ఖమ్మం నగరం శాంతి నగరానికి చెందిన కోటపర్తి శ్రీకాంత్ డిగ్రీ ఇంగ్లీష్ లెక్చరర్ గా ,కొటపర్తి మహాలక్ష్మి జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగాలు సాధించారు.వీరి తండ్రి కోటపర్తి శ్రీనివాసరావు గతంలో వివిధ పత్రికల్లో విలేఖరిగా పనిచేశాడు.తల్లి ఆండాలు గృహిణిగా ఉంటూ ఇద్దరు పిల్లలను ఎంతో కష్టపడి చదివించారు.ఒకే కుటుంబం లో ఇద్దరికీ ఉద్యోగాలు రావడం పట్ల బంధువులు స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు



మేడిగడ్డ సభలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి పాల్గొన్న బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు..

# మధిరను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

- అంగన్వాడీ ఆయా, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికులకు ఇక నుండి ప్రతినెలా వేతనం అందిస్తాం
- 58 మందికి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ
- ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటు
- మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క





**సూర్య బ్యూరో/ముదిగొండ మేజర్ న్యూస్ :** మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టనున్నట్లు, రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ముదిగొండ మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. మండలం పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద కట్టకూర్ నుండి సీతారాంపురం వరకు రూ. 2.20 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.మేడేపల్లి గ్రామం వద్ద గోకినపల్లి నుండి మేడేపల్లి వరకు రూ. 3.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు, గోకినేపల్లి గ్రామం వద్ద కట్టకూర్ నుండి గోకినేపల్లి వరకు రూ. 5.30 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గోకినేపల్లి గ్రామంలో ముదిగొండ మండలానికి సంబంధించిన 58 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చినట్లు, ప్రజలకు మంచి పాలన చేసి, పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని అన్నారు. శంఖుస్థాపన చేసిన రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యతపరంగా రాజీకి ప్రసక్తే లేదని, గ్రామస్థులు పనుల పరిశీలన చేయాలని, అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారంటీల అమలుకు మాట ఇచ్చినట్లు, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని, టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టామన్నారు. అంగన్వాడీ ఆయా, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికులకు కొన్ని నెలలుగా వేతనాలు లేవని, ఇకనుండి ప్రతినెలా వేతనం అందించనున్నట్లు ఆయన అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా వడ్డీ లేని రుణాలు లేవని, ప్రభుత్వం ఏర్పడిన డిసంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారని, దీంతో కుటుంబం, గ్రామం, రాష్ట్రం నిలద్రొక్కుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి, ఉత్తర్వులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పండగ వాతావరణంలో అందజేసినట్లు ఆయన అన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు సామాన్య ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుంది, వారి సమస్యలకు సమాధానం, మార్గం చూపించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. దుబారా తగ్గించి, ప్రజలకు ఏది అవసరమో వాటిని చేపడతామని ఆయన తెలిపారు. కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రతి నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటుచేస్తామన్నారు. గత 10 సంవత్సరాలుగా నిధుల లేమితో, అర్థాంతరంగా ఆగిన పనులను సమీక్ష చేసి, వాటన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ....అభివృద్ధి పనులకు నిధుల మంజూరు జరుగుతున్నట్లు తెలిపారు. మున్నేరు కరకట్టకు 600 కోట్లు, సీతారామ ఇర్రిగేషన్ ప్రాజెక్టుకు 70 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన అన్నారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ



శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఏసీపీ తిరుపతి రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ముదిగొండ ఎంపిపి హరిప్రసాద్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, తహశీల్దార్ రామారావు, జెడ్పిటిసి దుర్గ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు: సీపీ సునీల్ దత్



**ఖమ్మం సూర్య బ్యూరో :** నగర పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరముందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. నగరంలో ట్రాఫిక్ పరిస్థితిపై పోలీస్ కమిషనర్ శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ పరిస్థితులను వివరిస్తూ.. ట్రాఫిక్ అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలీస్ కమిషనర్ కి వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారానికి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన చర్యలపై ట్రాఫిక్ అధికారులకు పోలీస్ కమిషనర్ దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక చర్యలకు ఉపక్రమిస్తే వాహనదారులకు కొంతమేర ఊరట కలుగుతుందని, ఆ దిశగా అధికారులు దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వున్న ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్‌ను సమర్ధవంతంగా అమలు చేయటంతో పాటు వాహనదారులకు ఇబ్బందిగా మారిన ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో వచ్చిన వేర్వేరు ప్రతిపాదనలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొలువులు సాధించిన దళిత బిడ్డలు

**కల్లూరు మార్చి 01(సూర్య న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం అర్హత పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు తెలంగాణ ప్రభుత్వం మార్చి ఒకటి న విడుదల చేసిన ఫలితాల్లో మండలానికి చెందిన పలువురు దళిత కుసుమాలు నూతన గురువులుగా అర్హత సాధించారు. పట్టుదల ఉంటే కొండంత లక్ష్యనేనా ఛేధించవచ్చని నిరూపించారు. తమ విజయం వెనుక ఉన్న కష్టాన్ని, కుటుంబ సభ్యులు అందించిన సహకారాలను ఆనందోత్సవాలతో వెల్లడించారు. మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన మోదుగు సుధీర్, యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన గద్దల సతీష్ , కల్లూరు శాంతినగర్ కు చెందిన కొత్తపల్లి కె వి సుభాషిణి చెప్పిన వివరాలతో వారి విజయానికి కారణాలను వారి మాటల్లోనే...

### మోదుగు సుధీర్: నా విజయానికి తొలిమెట్టు అమ్మే



చిన్నతనంలోనే నా తండ్రి చనిపోవడంతో కుటుంబ బాధ్యతలను మా అమ్మ రాణమ్మ పోషిస్తూనే ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ నా చదువుకు ఎక్కడ ఆటంకం కలగకుండా మనోధైర్యాన్ని నింపి ముందుకు నడిపేలా చేసింది. తల్లి సహకారంతో కాకతీయ యూనివర్సిటీలో డిగ్రీ ,ఉస్మానియా యూనివర్సిటీలో పిజి పూర్తి చేసి జాతీయస్థాయిలో నిర్వహించిన యుజిసి నెట్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన టీఎస్ సెట్, ఏపీ సెట్ లో అర్హత పొందాను. గురుకుల ఉపాధ్యాయుల ఫలితాలు పొలిటికల్ సైన్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంకు సాధించి డిగ్రీ లెక్చరర్ గా ఎంపిక అయ్యాను. నా విజయానికి కారణమైన మా అమ్మ కు జీవితాంతం రుణపడి ఉంటాను.

### గద్దల సతీష్: కుటుంబ సభ్యుల సహకారం మరువలేను



నిరుపేద కుటుంబానికి చెందిన నేను ఆర్థిక పరిస్థితుల కారణంగా చిన్నప్పటినుండి విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగింది. ఇంటర్మీడియట్ దమ్మపేట గురుకుల కళాశాల, డిగ్రీ యస్ వి జివిస్ ఖమ్మం, వైవీ రెడ్డి కళాశాల కోదాడ నందు విద్యను అభ్యసించి ప్రస్తుతం గెస్ట్ లెక్చరర్ గా పాల్వంచ గురుకులాల్లో పనిచేస్తున్నానని అన్నారు. ఆర్థిక స్థితిగతులను అధిగమించాలంటే ప్రభుత్వ కొలువు సాధించాలనే లక్ష్యం చిన్నప్పటినుండే ఏర్పడిందని దానికి నా కుటుంబ సభ్యుల సహకారం పూర్తిస్థాయిలో అందించమంటే గురుకుల ఉపాధ్యాయుల ఫలితాల్లో టీజీటీ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాను.నా విజయానికి కారణమైన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

### కొత్తపల్లి కె వి సుభాషిణి: భర్త ప్రోత్సాహంతో గురుకుల లెక్చరర్ గా ఎంపిక



పెళ్లయిన మహిళలకు కుటుంబం, భర్త ,పిల్లల బాధ్యతలతో విద్యపై దృష్టి సారించడం కష్టతరమే. కానీ భర్త సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి ,విద్యావంతుడు కావడంతో తన భార్య ఆలోచన విధానాన్ని గ్రహించి విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగవంతురాలుగా చేయడంలో కీలకపాత్ర పోషించాడని తెలిపింది. మొదటినుంచి విద్యపై నాకున్న ఆసక్తి ఇంటర్మీడియట్ వరకు నవోదయ పాలేరు లో విద్యా అనంతరం డిగ్రీ నవభారత్ సత్తుపల్లి, పీజీ కవిత మెమోరియల్ కళాశాలలో కొనసాగింది. ఉద్యోగ సాధనలో నా తొలి గురువు, నా విజయానికి కారకుడు నా భర్త కె వి . ఆయనకి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.

# ఘనంగా మాదిగ అమరవీరులకు నివాళులు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )– మాదిగ అమరవీరులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు వంగూరు ఆనందరావు మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది అమరవీరుల తాగాలా ఆశయ సాధన కోసం ముందు నిలబడదామని స్పష్టం చేసారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సామాజిక ఉద్యమాల వీరుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్ పోరాటాలకు మాదిగ ఉపకులాల ప్రజలు సంసిద్ధులుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దేపంగి రామయ్య, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్, మాదిగ తెల్ల సమ్మక్క, వేల్పుల సూర్య వాణి, దాసరి సారథి, మాదిగ ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా సీనియర్ నాయకులుశీను మాదిగ, ఇనుపనూరు నవీన్ మాదిగ, సలీం పోశం, సునీల్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 3 న బుజ్జాయిగూడెం లో జల్సే ఇస్తే క్బాలే రమజాన్

### – ఇస్లామిక్ ఆధ్యాత్మిక బహిరంగ సభ



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు బానిసై తల్లిదండ్రుల,గురువుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని మదర్సా దారుల్ ఉలుమ్ సబిలుల్ ఫలాహ్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఇల్లందు అ్రజిత్ అప్సలర్ మౌలానా మహమ్మద్ హిదాయతుల్ల సాహెబ్ అన్నారు. త్వరలో రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య యువత చెడు మార్గాలను విరమించుకోవాలని ఆయన కోరారు. శుక్రవారం నాడు కాకతీయ నగర్ లోని మదర్ సా లో జరిగిన విలేకరుల సమావేశంలో మౌలానా మాట్లాడారు. దొంగతనాలు, హత్యలు, పాన్ పరాగ్, గంజాయి, సిగరెట్లు తదితర మారక ద్రవ్యాలకు యువత బానిసై తమ కర్తవ్యాన్ని మర్చిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటిపై ఈనెల మూడో తేదీన బొజ్జయిగూడెం ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగే జల్సే ఇస్తే క్బ లే రమజాన్ సభకు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెడు మార్గం ఆలంబించే యువత కోసం అనేక మంది మెహమానే ఏ జాజి లు జ్ఞానోదయం కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా వినాయక తుల్లా రషీది, గవర్నమెంట్ ఖాజీ అఫీజ్ ఇబ్రహీం, హబీబ్ అమానతుల్లా తదితరులు పాల్గొంటారని, అదేవిధంగా ముస్లిం మహిళల కోసం ప్రత్యేకంగా పరదాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

# దళితుల భూమి జోలికి రావద్దు

### -రెవిన్యూ అధికారులు సర్వే చేసి నిజమైన అర్హులను ప్రకటించాలి.

### - విలేకరుల సమావేశంలో దళిత భూ యజమానులు.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– దళితుల భూమి జోలికి రావద్దని,రెవిన్యూ అధికారులు సర్వే చేసి నిజమైన అర్హులను ప్రకటించాలని దళిత భూ యజమానులు కోరారు. తాతల తండ్రుల కాలం నుంచి ఎన్నో ఏచేసినా తాము సాగు చేసుకున్న భూమిలో కొంతమంది వ్యక్తులు వేరే సర్వే నంబర్లతో ఆ భూమిపై తమదే హక్కు అంటూ బెదిరింపులకు పాల్పడుతూ రౌడీ మూకలచే అరాచకాన్ని సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అలాంటి వారి బెదిరింపులకు దళితులు భయపడరని అన్నారు. శుక్రవారం అంబేద్కర్ సెంటర్లోని వజ్రా హెూటల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాల్వంచ రెవెన్యూ పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 82 లో ఉన్న ఒక ఎకరం 20 ఆరు గంటల భూమి పట్టాదారుడైన శిఖ నరసింహులు సంబంధించిన భూములు ఇతర వ్యక్తులు అన్యాయంగా దౌర్జన్యంగా సర్వేనెంబర్ 85 పేరుతో ఉద్దేశపూర్వకంగా ఆక్రమించి దాడులు చేస్తున్నారని అన్నారు. రవిచంద్ర అనే వ్యక్తి తన ఆర్థిక రాజకీయ పలుకుబడితో అక్రమంగా కట్టడాలకు ప్రయత్నిస్తూ పట్టాదారుని వారసులైన కుటుంబీకులకు బెదిరింపులు చేస్తూ ఆక్రమణకు పాల్పడుతున్నారని ఇట్టి చర్య పై అధికారులు వెంటనే స్పందించి భూమిపై నిజమైన హక్కుదారులను గుర్తించాలని కోరారు. అసలు రవిచంద్ర అనే వ్యక్తి ఎంత భూమిని కొన్నారు ఎంత భూమిని ఇప్పటికీ అమ్మడు అనే విషయాలపై కూడా సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాల్వ భాస్కర్ రావు, కాల్వ ప్రకాష్, ఎర్ర కామేష్ ,బండి నాగేశ్వరరావు ,కాలువ విజయ్ ,వేసంశెట్టి విశ్వేశ్వరరావు ,చికా కృష్ణ, బండి కాంతమ్మ, శికా మేరమ్మ ,శక అరుణ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సి నోటిఫికేషన్ వేయడం హర్షనీయం- జడ్పీటీసీ ఇర్ప శాంత..

### -సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు



చర్ల , సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ విడుదలయ్యిందని చర్ల జడ్పిటిసి ఇర్ప శాంత అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే డీఎస్సీ నోటిఫికేషన్ వేయడం, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 83 రోజులలోనే డిఎస్ సి నోటిఫికేషన్ ద్వారా 11062 పోస్ట్ లను భర్తీ చేయడం హర్షనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రజాపాలనకు, ప్రజాప్రభుత్వం నకు నిదర్శనమని అన్నారు. పదేళ్ళు పాలించి ఎన్నికల ముందు 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేసి హడావిడి చేసిన అసమర్థ సీఎం కెసిఆర్ అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంక్రాతి పండగ ముందు గంగిరెద్దు లు వస్తున్నట్టు బీఆర్ఎస్, బీజేపీ లు వస్తున్నాయి కావున యావత్తు తెలంగాణ సమాజం ప్రజాప్రభుత్వం నకు, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అత్యధిక పార్లమెంట్ సీట్లను భారీ మెజార్టీతో గెలిపించవలసిన అవసరం ఉందన్నారు.

## మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### –డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాత పాల్వంచలోని 2 వ వార్డు హరిజనవాడలో కొత్వాల పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల వాగ్ధానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, రూ 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సౌకర్యం, రూ 500 లకె గ్యాస్ పంపిణి పథకాలను ప్రారంభించారన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ లక్ష్యం అని కొత్వాల తెలిపారు. అనంతరం పాత పాల్వంచకు చెందిన కే టి పి ఎస్ ఆర్టిజన్ చర్ల వేణుగోపాల్ రోడ్డు ప్రమాదంలో మరణించగా కొత్వాల అయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తపల్లి సోమయ్య, చర్ల వెంకటప్పయ్య, మిరియాల అలివేలు, మిరియాల వేంకటేశ్వర్లు, గండు భరత్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నిర్వహించిన మాదిగ అమరవీరుల దినోత్సవం.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ మంతెన వసంతరావు నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఇల్లందు పట్టణంలోని 22వ వార్డు వినోబా కాలనీ అర్జున బస్తి జండా సెంటర్లో శుక్రవారం మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి అల్వాల రాజా మాదిగ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్క ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర సాధనలో గజ్జ కట్టుకొని ఢిల్లీ దాకా తెలంగాణ వాదాన్ని వినిపించింది మాదిగ జాతి కళాకారులేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన మాదిగ జాతి బిడ్డలే ఉన్నారన్నారు. మాదిగ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా మాదిగ అమరవీరులకు మార్చే ఒకటో తారీఖున మాదిగ అమరవీరులరోజు గా ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోబా కాలనీ పెద్దమనిషి ఆలేటి కిరణ్, ఆదూరి రవి మాదిగ,జన్ను సర్వే మాదిగ, కొల్లాపూర్ వేణు, సంపత్,దాడి పెల్లి భరత్, నాథరి అనిల్, పంగ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నుండి కందగట్ల సురేందర్ బహిష్కరణ.

### – జిల్లా అధికార ప్రతినిధులు ముక్తి, తుపాకుల, ఉమర్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కందగట్ల సురేందర్ గత కొంతకాలం నుండి పార్టీ విచ్ఛిన్నకర చర్యలకు పూనుకున్నందున సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నుండి కందగట్ల సురేందర్ బహిష్కరించినట్లు ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరరావు, ఉమర్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కందగట్ల ఈ మధ్యకాలంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకత్వంతో రహస్య మంతనాలు జరిపాడని, పార్టీ మారటానికి వారి రాష్ట్ర నాయకత్వంతో కొత్తగూడెంలో చర్చలు జరిపి రూ. 3 లక్షల కాంటాక్ట్ కుదిరించుకున్నాడని ఆరోపించారు. న్యూడెమోక్రసీకి చెందిన కొద్దిమందిని ప్రజాపంథాలోకి తీసుకువెళ్లడానికి తీవ్రమైన ప్రయత్నాలు కొనసాగించాడని, ప్రజాపంథా పార్టీ డబ్బుతో కొనడాన్ని సురేందర్ అమ్ముడు పోవడాన్ని వారు తిరస్కరించామన్నారు. ఈలోపు తిరిగి చంద్రన్న వర్గంతో వారి పార్టీలో చేర్చుకోవాలని పార్టీలో ఎప్పుడు చర్చించని విషయాలను పేర్కొంటూ సురేందర్ చర్చలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ పార్టీ సురేందర్ లాంటి వ్యక్తిని కొనుక్కునే స్థాయికి దిగజారిందంటే రాజకీయంగా ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. అలాగే సురేందర్ పార్టీకి సంబంధం లేకుండా కొత్తగూడెం సెంటర్లో డబ్బులు వసూలు చేయడం, తన సొంతానికి ఖర్చు పెట్టుకోవడం, పార్టీకి లెక్కలు ఇవ్వకపోవడం జరుగుతుంది. పై విషయాలపై వివరణ ఇవ్వమని సురేందర్ కు జిల్లా కమిటీ నుండి గత నెల 28న నోటీసు ఇచ్చామని, వెంటనే సమాధానం ఇవ్వాలని కోరామన్నారు. సమాధానం ఇవ్వకపోగా తను నిర్మాణ విచ్చనకర చర్యలను కొనసాగిస్తున్నాడని దీంతో సురేందర్‌ను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ప్రాధమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కందగట్ల సురేందర్‌కు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, కొత్తగూడెంలోని వ్యాపార వర్గాలు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఇతనికి ఎలాంటి సహాయ, సహకారాలు అందించవద్దని కోరారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం



– సమీక్షా సమావేశంలో జీఎం కే.బసవయ్య.

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో అత్యంత ఘనంగా నిర్వహించుటకు సింగరేణి సంస్థ ఏర్పాట్లను ప్రణాళికలను సిద్ధం చేస్తుందని జీఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.బసవయ్య తెలిపారు. శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి ఛాంబర్‌లో జీఎం(పర్సనల్) ఈఈ, సిఎస్‌ఆర్ కవితనాయుడు, మహిళా ఉద్యోగులతో, సింగరేణి సేవా సెక్రటరీలతో, సంబంధిత అధికారులతో జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భముగా జీఎం బసవయ్య మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కార్పొరేట్ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లలో పని చేసే మహిళా ఉద్యోగులకు, కేసిఓఏ క్లబ్ నందు సేవా సభ్యులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా కార్పొరేట్ ఏరియా మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా హెడ్డాఫీస్ లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించి సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్‌ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 11వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేస్తామన్నారు. అదే విధముగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సమితి సభ్యులకు ఈ నెల 12 న కేసిఓఏ క్లబ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా ఆటల పోటీలను, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తామన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతముగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాసరావు, డివై.పిఎం లు కే.శివకుమార్, జికే.కిరణ్ కుమార్, మహిళా ఉద్యోగులు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సేవ సెక్రటరీ మునీల, సింగరేణి సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా కొ–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్ కంచర్ల బిఆర్ఎస్‌ను వీడినంత మాత్రన వచ్చిన నష్టమేమీ లేదు



– ఎంపీపీ బాదావత్ శాంతి

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖ చంద్రశేఖర రావు పార్టీ వీడినంతమాత్రాన బిఆర్ఎస్ పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదని చుంచుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు బాదావత్ శాంతి పేర్కొన్నారు. శు క్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చుంచుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు బాదావత్ శాంతి, ఎంపీటీసీ సభ్యులు కూసాన వీరభద్రం, కో ఆప్షన్ నెంబర్ ఆరిఫ్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పక్క మండలంలో ఉన్న వ్యక్తిని తీసుకువచ్చి మా మండలంలో బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి బీఫామ్ ఇచ్చి గెలిపించమని మాకు పార్టీ ఆదేశించగా మేమందరము కూడా స్వయంకృషి తోటి కంచర్ల చంద్రశేఖర రావుని జడ్పిటిసి గా గెలిపించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ ఆశీర్వాదంతోటి అతను ఆరోజు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవిని కూడా బిఆర్ఎస్ పార్టీ అతనికి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఆశీర్వాదంతోటి జిల్లా పరిషత్ చైర్మన్ గా కూడా పదవి పొందడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఇన్ని పదవులు అనుభవించి ఈరోజు పార్టీ కష్టకాలంలో ఉంటే పార్టీని విడి కార్యకర్తలను వీడి అతని రియల్ ఎస్టేట్ దండాల కోసం స్వప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈరోజు జరుగుతున్న బిఆర్ఎస్ జిల్లా ఆఫీసులో ఇదే వేదికగా కంచర్ల చంద్రశేఖర రావు కాంగ్రెస్ పార్టీని అందులో ఉన్న నాయకులు చాలా సార్లు విమర్శించడం జరిగింది. మరి ఈరోజు అదే పార్టీలోకి అతను ఎలా వెళ్తాడు అని చెప్పి ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి ఈరోజు కంచర్ల చంద్రశేఖర రావు పార్టీ మారినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీకి గాని అందులో ఉన్న కార్యకర్తలకి ఎటువంటి నష్టము లేదు. బిఆర్ఎస్ పార్టీ సంస్థాగత గతంగా మండలంలో బలంగా ఉందని ఈరోజు జరిగిన ముఖ్య నాయకుల సమావేశం కి వచ్చిన కార్యకర్తలను చూస్తుంటే అర్థమవుతుంది. రానున్న రోజుల్లో పార్టీని సంస్థాగతంగా మండలంలో ఇంకా బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, బొమ్మిడి రమాకాంత్, హమీద్, రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, మూడు జయరాం, మాజీ ఉప సర్పంచ్ తులసీరామ్, సీనియర్ నాయకులు ముత్యం, శ్రీరామ్, సౌల శ్రీనివాస్, యూసుఫ్, కన్ని, బాచి, ముత్యాల రాజేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం – పి ఓ డబ్ల్యు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– మోదీ ప్రభుత్వం పితృస్వామ్య భావజాలాన్ని బలోపేతం చేయడానికి వ్యతిరేకంగా మహిళలందరూ పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగా మహిళలకు పిలుపునిచ్చారు. మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని మోడీ ప్రభుత్వ పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా జరుపుకోవాలని శుక్రవారం ఇల్లందు మండలం ఎల్లాపురంలో జరిపిన ప్రదర్శన కార్యక్రమంలో అన్నారు. తమ జీవితాలను ఎంపిక చేసుకునే హక్కుపై పితృస్వామ్య సంకెళ్లు బలోపేతం చేసే మనువాద భావజాలాన్ని అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్రాలు ఆచరణాత్మక చర్యలు తీసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో 2024 సంవత్సరం మార్చి 8 "మహిళల నిర్ణయాధికారాన్ని కాలరాసే పితృస్వామ్య ఆధిపత్య భావజాలాన్ని మోడీ ప్రభుత్వం బలోపేతం చేయడానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.రాజ్యాంగం లింగ, కుల మత, జాతి వివక్షత లేకుండా ఇచ్చిన సమాన హక్కుల ఆధారంగా స్త్రీలు అన్ని రంగాల్లో స్వేచ్ఛగా ఎదిగే హక్కు ఉందంటూ పోరాడి అనేక హక్కులను సాధించుకున్నారని దేవదాసి, సతీసహ గమనం, బాల్యవాహాలు, లాంటి దురాచార సాంప్రదాయాలకు వ్యతిరేకంగా పోరాడారని, మనువాద మత చాందసాన్ని వెనక్కి నెట్టి లైంగిక వేధింపులు నిరోధక చట్టం, నిర్భయ లాంటి చట్టాలను సాధించుకున్నారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ చట్టాలను సక్రమంగా అమలు జరుపకపోవడంతో నేరస్తులు బాహాటంగా తిరుగుతున్నారని అన్నారు. గుజరాత్ మారణకాండలో గర్భవతి బిల్కిస్ బానో పై సామూహిక హత్యాచారం చేసి, ఆమె కుటుంబ సభ్యుల ఏడుగురిని హత్య చేసిన నేరస్తులకు క్షమాభిక్ష పెట్టి విడుదల చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిదేనని,మహిళా మల్ల యోధుల మీద లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని మహిళా మల్ల యోధులు పోరాడాల్సి వచ్చిందని వాపోయారు. మహిళలు ఆర్థిక స్థితి మహిళా సాధికారతను, సమానత్వ హక్కును ప్రభావితం చేస్తుందని, శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యం వ్యవస్థీకృత విభాగంలో రోజురోజుకు తగ్గిపోతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో శ్రామికశక్తిలో మహిళల శాతం పెరిగిందని, పలురంగాలలోని స్త్రీలు పురుషులతో సమానమైన పనికి సమాన వేతనం పొందడం లేదన్నారు. మహిళల స్వేచ్ఛను, నిర్ణయాధికార హక్కును కాలరాసే పితృస్వామ్య ఆధిపత్యానికి వ్యతిరేకంగానూ, కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేస్తున్న మనువాద సంకెళ్లను బద్దలు కొట్టాలని అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పిఓడబ్ల్యు నాయకురాలు జోగా చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో నాయకులు రామ నర్సమ్మ, సుశీల, సావిత్రి, కౌసల్య, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కోడి శ్రీరాములు ఆదర్శాన్ని స్ఫూర్తిని తుద కంటూ కొనసాగిస్తాం.

### -రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నాగన్న,దాసు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కోడి శ్రీరాములు ఆదర్శాన్ని, స్ఫూర్తిని తుదికంట కొనసాగిస్తామని అరుణోదయ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నాగన్న, దాసు తెలిపారు. అరుణోదయ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు నాగన్న అధ్యక్షతన ఇల్లందులో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నాగన్న, దాసు మాట్లాడుతూ కోడి శ్రీరాములు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అరుణోదయ అధ్యక్షులుగా పనిచేయడమే కాక రాష్ట్ర నాయకుడిగా ఎదిగి, ప్రజాస్వరమై వినిపించాడని వారు తెలిపారు. తన ఆట పాటతో ఉత్తేజాన్ని అందించిన మాణిక్యారం మట్టి బిడ్డ కష్టజీవుల విముక్తి గీతముగా ఆదివాసుల గుండెల్లో గూడు కట్టు కున్నారని అన్నారు. 17 ఫిబ్రవరి న రోడ్డు ప్రమాదంలో మరణించిన కోడి శ్రీరాములు కళాభిమానులకు, పేద ప్రజలకు విషాదాన్ని మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో తన సహచరులు కొందరు పెడమార్గం పట్టినా, తాను మాత్రం పీడిత ప్రజల పక్షాన నిలబడిన ఆదర్శ వంతుడని కొనియాడారు. "కళ కళ కోసం కాదని జనం కోసం" అనే నిబద్ధతను పాటించినారని వారు తెలిపారు. మోడీ సర్కార్ అన్నదాత రైతన్నలపై రాక్షస నిర్బంధాన్ని ప్రయోగించి 750 మందిని పొట్టన పెట్టుకున్న సమయములో కోడి శ్రీరాములు లేకపోవడం సాంస్కృతికోద్యమానికి తీరని నష్టమన్నారు. గోసీ ,గొంగడి కట్టి, ఆటపాటలతో ప్రజల్ని ప్రభావితం చేసే కోడి శ్రీరాములు స్ఫూర్తితో కళా కారులు ప్రజల పక్షాన నిలబడి శ్రమ దోపిడీ లేని సమ రాజ్యం కోసం కృషి చేద్దామని ఈ సందర్భంగా ప్రజా కళాకారులకు వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముందు తన స్వగృహం మాణిక్యారంలో కోడి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర నాయకులు మల్లన్న, బొగ్గారపు వెంకన్న, చిరంజీవి, జ్యోతి, కాంతారావు, శ్రీకాంత్, కిషన్నాయక్ ,నాగమల్లు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ బ్యాంక్ హెడ్ క్యాషియర్ కు ఘనంగా వీడ్కోలు

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని విద్యానగర్ కాలనీ యస్.బి.ఐ బ్యాంక్ హెడ్ క్యాషియర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న చీట్టూరి నాగరాజు శుక్రవారం పదవి విరమణ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బాదావత్ జగన్ అధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా కొత్తగూడెం జిల్లా రీజనల్ మేనేజర్ శ్రీనివాస రామారావు పాల్గొన్నారు, అనంతరం బ్యాంక్ సిబ్బంది తో కలిసి నాగరాజు నీ ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామారావు, జగన్ మాట్లాడుతూ నాగరాజు ముప్పై ఏనిమిది సంవత్సరాలు తన ఉద్యోగ రీత్యా తన బాధ్యతను సక్రమముగా నిర్వర్తించి అందరితో శబాష్ అనిపించుకున్నారన్నారు. ఒక బ్యాంక్ లో క్యాషియర్ గా బాధ్యతలు నిర్వహించాలంటే ఏకాగ్రత ముఖ్యం,తను చేసే పని తప్ప వేరే ఏమి ఆలోచించకుండా చేయాలని, చెక్కులు, పత్రాలపై సంతకాలు ధ్రువీకరించడంలో,కస్టమర్లకు మద్దతు అందించడం,రోజు వారి నగదు ప్రవాహాన్ని నిర్వహించడం, రికార్డ్ చేయడం,అనుమానస్పద లావాదేవీల గురించి వినియోగదారులకు తెలియజేయడం చెక్కులు,చెల్లింపు ఆర్డర్లు మరియు డిమాండ్ డ్రాఫ్ట్ లు జారీచేయడం ఇల అనేక బాధ్యతలు ఉంటాయన్నారు. వీటిలో నాగరాజు మంచి దిట్ట,వృత్తి పరంగా చాలా క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని అతని సేవలు మరువలేనివన్నారు. నాగరాజు పదవి విరమణ చాలా బాధాకరం వృత్తి పరంగా చాలా అలిసిపోయిన తను మనసు సంతోషంగా ఉండాలని,వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని తెలిపారు. కార్యక్రమములో నాగరాజు మాట్లాడుతూ తన అనుభవాన్ని అందరితో పంచుకున్నారుఈ కార్యక్రమములో చీఫ్ మేనేజర్ వద్దే ఆంజనేయ రమేష్ కుమార్,హెచ్.అర్ మేనేజర్ రవి, డిప్యుటి మేనేజర్ కృష్ణ మూర్తి,అసిస్టెంట్ మేనేజర్ రాకేష్,క్యాషియర్ సాయి లక్ష్మీ, సాయి కృష్ణ,క్లార్క్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిట్‌నెస్ లేని వాహనాలపై చర్యలు తీసుకోవాలి




**– ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఆర్‌టిఓకి వినతి**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఫిట్నెస్ లేని వాహనాలను గుర్తించి అవగాహన కల్పించి వినని యెడల అలాంటి వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు గండి నాగేశ్వరరావు జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (ఆర్‌టిఓ) ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్టీఓకు వినతి పత్రం అందచేసిన అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫిట్నెస్ లేని వాహనాల వలన ప్రమాదాలు జరిగి అనేకమంది మరణిస్తున్నారని తెలిపారు. దీనికి కారణం వారికి అవగాహన లేకపోవడం వల్లనని వారికి ఆర్టీవో ఆఫీస్ నుంచి అవగాహన కల్పించి వినని యెడల అట్టి వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో అనేక ప్రైవేట్ స్కూల్స్ లో ఫిట్నెస్ లేని బస్సులు నడపడం వలన అనేకమంది విద్యార్థులు మరణించారు ఓబి లలో ఫిట్నెస్ లేని వాహనాల వలన అనేక మంది కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలాంటి వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురి కావడం వలన అనేకమంది కార్మికుల కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయి దిక్కులేని పరిస్థితుల్లో నెట్టబడుతున్నాయి.కావున ఆర్టీవో ఆఫీస్ నుంచి ఫిట్నెస్ ఇన్సూరెన్స్ గురించి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ప్రధానంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ అనే చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు.ఈ చట్టం వలన డ్రైవర్లే నిందితులుగా మారిపోయి శిక్షణ అనుభవించాల్సి వస్తుందని వారన్నారు. ప్రమాదానికి డ్రైవర్లదే బాధ్యత అనేది ఈ చట్టం తెలియజేస్తుంది. వాస్తవానికి ప్రమాదాలకి ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వేస్తున్న రోడ్ లేనని వారన్నారు రోడ్లు సరిగా లేకపోవడం వలన నాణ్యత లోపించడం వలన చెట్లు మధ్యలో డివైడర్ మధ్యలో పెంచడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని దానికి కూడా డ్రైవర్ని బాధ్యత ఎలా చేస్తారని వారు అన్నారు కావున ఫస్ట్ రోడ్డులో నాణ్యత గుర్తించాలని రోడ్లన్నీ సక్రమంగా ఉండే విధంగా చూడగలరని ఆ తర్వాత చట్టాల గురించి ఆలోచించాలని ప్రభుత్వానికి వారు గుర్తు చేశారు. అనంతరం ఆర్టీవో వెంకటరమణ మాట్లాడుతూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని ఇంత ముందు కూడా చేస్తామని ఈ వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మోతుకూరి మల్లికార్జునరావు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భూక్య కిషన్, పివైఎల్ జిల్లా నాయకులు రాజేష్, చలపతిరావు పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్టేట్ జీఎం సురేష్‌కి పీవీకే 5 గనిలో ఘన సన్మానం.




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 గనిలో గతంలో మేనేజర్‌గా పనిచేసి సింగరేణి ఎస్టేట్ జీఎంగా రిటైర్డ్ అవుతున్న ఎం.సురేష్‌ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శుక్రవారం పీవీకే 5 గని అధికారులు, ఉద్యోగులు, సూపర్ వైజర్లు, అన్ని యూనియన్ల నాయకులు, వారితో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు, సూపర్ వైజర్లు గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ అధ్యక్షత సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ రీజినల్ సెక్రెటరీ కూసన వీరభద్రం మాట్లాడుతూ పీవీకే 5మైన్ లో సురేష్ మేనేజర్ గా పనిచేసిన కాలంలో ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ, సేఫ్టీ వీటిలో ఎంతో వృద్ధిని సాధించడమే కాకుండా కార్మికుల సంక్షేమం విషయంలో ఎంతో శ్రద్ధ వహించేవారన్నారు. కార్మికులతో ఎంతో ప్రేమగా కలసి మెలసి ఉండేవారని, అన్ని యూనియన్ లతో మంచి సంబంధాలు కలిగి ఉండేవారన్నారు. సురేష్ సమర్థ వంతమైన మంచి అధికారిగా పేరు పొందారని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ సాకీర్, అసిస్టెంట్ మేనేజర్లు ఈశ్వరయ్య, అనిల్ సాగర్, కిషోర్, సతీష్, ఏఐటీయుసి నుండి హుమాయూన్, వీరస్వామి, ఐఎన్ టీయుసి నుండి చిలక రాజయ్య, శంకర్, టీబిజికెఎస్ నుండి కూసన వీరభద్రం, గడప రాజయ్య, సిఐటీయు నుండి విజయగిరి శ్రీనివాస్, హెచ్ఎంఎస్ నుండి ఆసిఫ్, ధర్మ, కృష్ణ, రవి, సాంబయ్య, శ్రీనివాస్ అదేవిదంగా రిటైర్డ్ ఉద్యోగులు రహిమాన్, మోహనరావు, రామస్వామి, వెంకటేశ్వర్లు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలి..



**– డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ రావు**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ రావు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ను సందర్శించి ఇక్కడ అందరు పంచాయతీ కార్యదర్శులతో జరుగుతున్న సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరై సూచనలను పంచాయతీ కార్యదర్శులకు తెలియచేశారు. ఈ ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమ్మర్ యాక్షన్ మొదలగు 12 అంశాల మీద తీసుకున్న వీడియో కాన్ఫరెన్సు ద్వారా సూచించారని తెలిపారు. డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ రావు ఈ వేసవిలో ఎక్కడా కూడా నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారుచేసుకొని చేతిపంపుల రిపేర్లు చేతిపంపుల ఫ్లషింగ్లు స్కీం బోర్ల రిపేర్లు పైప్ లైన్ లీకేజీలు లోకల్ సోర్సుల యొక్క రిపేర్లు మోటార్ల రిపేర్లు ఇవన్నీ కూడా ముందస్తుగా చేసుకొని మండలంలో ఎక్కడా కూడా నీటి ఎద్దడి రాకుండా ముందుగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీనికి ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి, వారి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ల ద్వారా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ఈ క్షణం నుంచే అన్ని చేతిపంపుల మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. దానిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ లేబర్ టర్న్ అవుట్ పెంచాలని నర్సరీలలో షేడ్ నెట్‌లు వేయాలని అన్ని మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పట్టాలని, ఎస్‌బిఎం వ్యక్తిగత మరుగుదొడ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ కూడా పూర్తిస్థాయిలో పూర్తి కావాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నందు వీవీ సిసి రోడ్లు అన్నిటికీ కూడా గ్రామపంచాయతీ గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రతి రోజు గ్రామాలలో శానిటేషన్ జరగాలని, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతోటి సమన్వయంతో గ్రామపంచాయతీ సమస్యలు లేకుండా చూడాలని, ప్రధానమంత్రి విశ్వకర్మ ఆన్లైన్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ప్రతి సోమవారం ఐడీఓసీ నిర్వహించే నందు ప్రజావాణిలో వచ్చు దరఖాస్తులకు తక్షణం సమాధానం పంపించాలని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ జిపిడిపి అన్ని కార్యక్రమాలు అదేవిధంగా ముఖ్యంగా పీడిఐ పోర్టల్ నందు 486 ప్రశ్నావళి కి సంబంధించినటువంటి డేటాను మూడో తారీకు వరకు డేటాను ఆన్లైన్ చేయించాలని కమిషనర్ పంచాయతీరాజ్ హైదరాబాద్ వారి నుంచి ఆదేశాలు వస్తున్నందున ఇట్టి డేటాను ఆన్లైన్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వీడివి అశోక్ కుమార్ ఎంపీడీవో గుంటి సత్యనారాయణ ఎంపీ ఓ వసంత ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ అందరు పంచాయతీ కార్యదర్శులు జిల్లా ప్రజాపరిషత్ సూపర్డెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరుగు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**– సిపిఐ ఎంఎల్ ప్రజాపందా**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 3 4 5 తేదీల్లో జరుగు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని పార్టీ జిల్లా నాయకులు జాటోతు కృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సభలను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడా పట్టణంలోని కార్మిక వివిధ డిపార్ట్మెంట్లో ప్రచార నిర్వహించి బంగ్లాస్, రైటర్ బస్తి, బాబు క్యాంప్ డిపార్ట్మెంట్లో కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు జాటోతు కృష్ణ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా ప్రజాప్రందా రాజకీయాల వెలుగులో కార్మికులు కర్షకుల హక్కుల పరిరక్షణకై కార్మికుల వేతనాల పెంపుకై ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. దానిలో భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాబందా జాతీయస్థాయిలో ఏర్పాటు జరగటం శుభపరిణామని మూడు విప్లవ పార్టీల కలయిక కార్మిక వర్గానికి శుభపరిణామన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక పక్షాన అనేక ఆందోళన ఉద్యమాలు నిర్వహించి కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమిస్తామన్నారు. తిరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాల్సిన పాలక ప్రభుత్వాలు మొండిగా వివరిస్తున్నాయని కార్మిక హక్కులు కాలరాస్తూ ఉన్నాయన్నారు. కార్మిక కుల పరిరక్షణకై జీతాల పెరుగుదలకు ప్రజా సమస్యల పరిష్కారాంకై రాబోయే రోజుల్లో సిపి ఐఎంఎల్ మాస్ లైన్ కార్మిక సంఘం ఇఫ్ట్యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 3 తారీకు ఆదివారం ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో కార్మిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క బహిరంగ సభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి.సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి వై.గోపాల్ రావు, చంద్రశేఖర్, పార్టీ డివిజన్ నాయకులు బిధర్మ, రాధా, మరియా, నిర్మల, నాగమ్మ, మణెమ్మ, సరళ, సురేష్, సుజాత, శంకర్, వెంకటేశ్వర్లు, కృష్ణ, కాంతి, లలిత, రోజా, తదితరులు పాల్గొన్నారు.

